ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శనివారం,
ఆగస్టు 27, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 4 | వెల 4/-



## కాంగ్రెస్‌కు ఆజాద్ గుడ్‌బై

### 50 ఏళ్ల అనుబంధానికి తెర
### రాహుల్‌పై నిప్పులు, సోనియాకు లేఖ
### అపరిపక్వత, సీనియర్లను గౌరవించడని వ్యాఖ్య

న్యూఢిల్లీ: వరుస పరాజయాలు, నేతల నిష్క్రమణతో నీరసించిన కాంగ్రెస్‌కు మరో భారీ షాక్. గాంధీల కుటుంబానికి విధేయుడైన సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి గులాం నబీ ఆజాద్ (73) కాంగ్రెస్‌ను వీడారు. పార్టీతో ఐదు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకున్నారు. అన్ని పదవులతో పాటు ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. రాహుల్‌గాంధీపై ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు. ఇప్పటిదాకా పార్టీ వీడిన ఏ నాయకుడూ చేయని రీతిలో తీవ్ర విమర్శలు చేశారు. "రాహుల్‌వి పిల్ల చేష్టలు. సీనియర్లను గౌరవించని తత్వం" అంటూ దుయ్యబట్టారు. అలాంటి అపరిపక్వ వ్యక్తి నాయకత్వంలో పనిచేయలేనంటూ అధినేత్రి సోనియాగాంధీకి ఐదు పేజీల లేఖ రాశారు. "పార్టీలో సంప్రదింపుల యంత్రాంగాన్ని రాహుల్ పూర్తిగా కుప్పకూల్చారు. ప్రశ్నించిన సీనియర్లపై కోటరీతో వ్యక్తిగత దాడి చేయించారు. శవయాత్రలు చేయించారు. పార్టీని అన్నివిధాలుగా పతనావస్థకు చేర్చారు. ఏమాత్రం సీరియస్‌నెస్ లేని అలాంటి వ్యక్తికే పగ్గాలిచ్చేందుకు నాయకత్వం ఎనిమిదేళ్లుగా విఫలయత్నం చేస్తూ వచ్చింది. తద్వారా జాతీయ స్థాయిలో బీజేపీని, రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను చేజేతులారా అందలమెక్కించింది" అని ఆరోపించారు. అందుకే బరువెక్కిన హృదయంతో పార్టీతో నా 50 ఏళ్ల అనుబంధాన్ని తెంచుకోవాలనే నిర్ణయానికి వచ్చానన్నారు. భారత్ జోడో యాత్ర ప్రారంభించడానికి ముందు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ జోడో అంటూ కార్యాచరణ చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్‌లో అసమ్మతి నేతలతో కూడిన జీ23 గ్రూప్‌లో ఆజాద్ కీలక నేతగా వ్యవహరించడం, పార్టీ తీరును కొన్నేళ్లుగా విమర్శిస్తూ ఉండటం తెలిసిందే. ఆయన రాజీనామాను దురదృష్టకరంగా కాంగ్రెస్ పార్టీ అభివర్ణించింది. బీజేపీతో పోరు కీలక దశకు చేరిన సమయంలో ఇలా చేయడం దారుణమంటూ వాపోయింది. ఆజాద్ డీఎన్ఏ 'మోదీ'పై అయిందంటూ దుయ్యబట్టింది. ఏడాది కాలంలో దాదాపు15 మంది

(మిగతా 2వ పేజీలో)



## పెండింగ్ కేసులే పెను సవాల్

### జస్టిస్ ఎన్వీ రమణ



- అధునాతన టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి
- కొన్నిసార్లు ప్రజల అంచనాలను అందుకోలేకపోతున్న కోర్టులు
- సామాన్యునికి సత్వర న్యాయం అందాలి
- సీజేఐగా చివరి ప్రసంగం
- సీజేఐ చేపట్టిన నియామకాలు భేష్: ఏజీ
- వీడ్కోలు సభలో లాయర్ దుష్యంత్ భావోద్వేగం

న్యూఢిల్లీ, ఆగస్టు 26: దేశ న్యాయవ్యవస్థ చరిత్రలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకొన్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పదవీ విరమణ చేశారు. తన పదవీకాలంలో చివరిరోజైన శుక్రవారం.. దేశవ్యాప్తంగా ప్రజలంతా లైవ్ స్ట్రీమింగ్ ద్వారా కోర్టు ప్రొసీడింగ్స్‌ను వీక్షిస్తుండగా పలు కీలక తీర్పులు వెలువరించారు. అనంతరం మాట్లాడుతూ.. పెండింగ్ కేసులు న్యాయవ్యవస్థకు అతి పెద్ద సవాలుగా మారాయని తెలిపారు. కొన్నిసార్లు ప్రజల అంచనాలను న్యాయవ్యవస్థ అందుకోలేకపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, భారత న్యాయ వ్యవస్థను ఒక్క ఆదేశంతో, ఒక్క తీర్పుతో నిర్ణయించలేమని వెల్లడించారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ-ఏఐ) వినియోగం పెరగాలని అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో

(మిగతా 2వ పేజీలో)



2లో

## భారతీయ భాషలను కాపాడుకోవాలి: గవర్నర్

## వరంగల్‌లో బీజేపీ సభకు హైకోర్టు అనుమతి



2లో



2లో

## ఎమ్మెల్యేల కొనుగోలుపై జీఎస్టీ వేయండి మేడం




విలేకరులుగా పని చేయాలని అనుకుంటున్నారా?
ఎందుకు ఆలస్యం... మీకు వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
మీ ప్రాంత సమస్యల పై అవగాహన ఉండి,
ఆ సమస్యను చక్కటి వార్త రూపంలో
మల్చగలితే చాలు...మీరే వార్త మిర్రర్ విలేకరులు
సంప్రదించండి
ఉప్పల వెంకటేష్
నెట్ వర్క్ ఇంచార్జీ
9949222450



## సాయి యాదాద్రి సేవా ఆశ్రమం ద్వారా ఆర్థిక సాయం

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో తంగడపల్లి గ్రామానికి చెందిన దాసరి విష్ణు అనిత దంపతుల కుమారుడు దాసరి వెంకటేష్ అనారోగ్యంతో పెద్ద పేగు ఇన్ఫెక్షన్ అయ్యే బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న సాయి యాదాద్రి సేవా ఆశ్రయం వారు ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నీతి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నీతి శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ దృక్పథంతో సాయాన్ని అందించిన యాదాద్రి సేవ ఆశ్రమాన్ని అభినందించారు. దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని అన్నారు. సాయి యాదాద్రి సేవ ఆశ్రయం అధ్యక్షుడు డి అశోక్ ప్రధాన కార్యదర్శి జె వై శెట్టి విద్యాసాగర్ రెడ్డి,మహేష్, శ్రీనివాస్, అప్పలరాజు,కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఫైనాన్స్ కంపెనీ వేధింపులకు బియ్యు లింగస్వామి ఆత్మహత్య
### పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో తంగడపల్లి గ్రామానికి చెందిన బియ్యు లింగస్వామి వయసు 37 సంవత్సరాలు ప్రైవేటు కంపెనీ వేధింపులు తట్టుకోలేక తన నివాసంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు పెద్ద కుమారుడు యశ్వంత్ 14 సంవత్సరాలు చిన్న కుమారుడు జస్వంత్ 12 సంవత్సరాలు కుటుంబానికి పెద్దదిక్కు చనిపోవడంతో పిల్లలిద్దరూ అనాథాలుగా మారారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారిని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానే చెప్పడం జరిగింది.



## భారతీయ భాషలను కాపాడుకోవాలి: గవర్నర్

### డాక్టర్ సీఎంకే రెడ్డికి పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న డాక్టర్ తమిళిసై సౌందర రాజన్

నాంపల్లి (హైదరాబాద్): భారతీయ భాషలను కాపాడుకోవాలని, తాను తమిళనాడులో పుట్టినప్పటికీ తెలంగాణ సోదరిగా తెలుగు నేర్చుకుంటున్నానని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మండలి వెంకటకృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు కళామందిరంలో ఏర్పాటు చేసిన సంస్కృతి పురస్కార ప్రదానోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె తమిళనాడులో తెలుగు భాషా సంస్కృతులను పరిరక్షిస్తూ వాటి పరివ్యాప్తి కోసం కృషి చేస్తున్న ప్రముఖ హృద్రోగ వైద్య నిపుణుడు, అఖిల భారత తెలుగు సమాఖ్య అధ్యక్షుడు చిల్లకూరు ముద్దు కృష్ణారెడ్డికి సంస్కృతి పురస్కారాన్ని అందజేసి ప్రసంగించారు. మండలి వెంకటకృష్ణారావు తెలుగుభాషా ప్రేమికుడిగా, గాంధేయవాదిగా, ప్రజల మనిషిగా సమాజసేవ చేశారని, ఆయన పేరుతో ఏర్పాటు చేసిన సంస్కృతి పురస్కారాన్ని కృష్ణారెడ్డికి అందజేయడం అభినందనీయం అన్నారు. కార్య క్రమంలో తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య కిషన్‌రావు, ఏపీ శాసనసభ పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ఆచార్య వై.రెడ్డి శ్యామల విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్, డాక్టర్ విజయ్‌పాల్ పాత్‌లోత్ తదితరులు పాల్గొన్నారు.



## బోనాల వేడుకల్లో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి

సరూర్ నగర్, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిని ఆర్కే పురం డివిజన్ లోని కొత్త పేట రైతుబజార్ లోని శ్రీశ్రీశ్రీ మైసమ్మ అమ్మవార్ల బోనాల పండుగ ఉత్సవానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వెళ్లి అమ్మ వారినీ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దేప భాస్కర్ రెడ్డి, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ లో సమస్యలు తెలుసుకొని వాటిని అధికారుల దృష్టి కి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషిచేస్త అనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర SC సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రెడ్డి , రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి , ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత వంశీ,ప్రవీణ్ కుమార్,శేశి,ప్రవీణ్ గలయ్య,పేదవురా సైదులు శ్రీకాంత్ రెడ్డి,విప్లవ్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు...

# పెండింగ్ కేసులే పెను సవాల్: జస్టిస్ ఎన్వీ రమణ



కేసుల లిస్టింగ్‌లో జాప్యం జరుగుతున్నదని, దానికి క్షమాపణలు చెప్తున్నానని అన్నారు. సీజేఐగా తన పదవీకాలంలో సుప్రీంకోర్టుకు 11 మంది జడ్జీలను నియమించినట్టు గుర్తుచేశారు. వివిధ హైకోర్టులకు 255 మంది జడ్జీల పేర్లను సిఫారసు చేయగా, 224 మంది నియామకం పూర్తయినట్టు వెల్లడించారు. మహిళా జడ్జీలకూ ప్రాధాన్యం ఇచ్చినట్టు పేర్కొన్నారు.

**యువకులకు సీనియర్లే రోల్‌మాడల్**

న్యాయవ్యవస్థను వృత్తిగా ఎంచుకొనే యువకులకు సీనియర్లే రోల్‌మాడల్ అని, జూనియర్లకు సీనియర్లు దిశానిర్దేశం చేయాలని జస్టిస్ రమణ సూచించారు. సామాన్యులకు వీలైనంత త్వరగా న్యాయం అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తన పదవీకాలంలో తనకు అన్నివిధాలుగా మద్దతుగా నిలిచిన సహచరులు, బార్‌లోని సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

**సీజేఐ ఘనతలు విశేషమైనవి: అటార్నీ జనరల్**

సీజేఐ రమణ సాధించిన ఘనతలు గొప్పవని అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ కొనియాడారు. ముఖ్యంగా జడ్జీల నియామకాలు చేపట్టడం అసాధారణ విషయమని పేర్కొన్నారు. సీజేఐగా జస్టిస్ రమణ హయాంలోనే తొలిసారి సుప్రీంకోర్టులో జడ్జీలు మొత్తం 34 మందీ కనిపించారని గుర్తు చేశారు.

**సీనియర్ అడ్వొకేట్ దవే భావోద్వేగం**

జస్టిస్ రమణ పదవీ విరమణ సందర్భంగా సీనియర్ అడ్వొకేట్ దుష్యంత్ దవే భావోద్వేగానికి గురయ్యారు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, పార్లమెంట్ మధ్య పరిధులు, సమతుల్యాన్ని సీజేఐ ధైర్యంగా పాటించారని కొనియాడారు. జస్టిస్ రమణ ప్రజా న్యాయమూర్తి అని శ్లాఘించారు. 'మీరు (జస్టిస్ రమణ) ప్రజల కోసం నిలబడ్డారు. రాజ్యాంగం, హక్కుల పక్షాన నిలిచారు. అంచనాలకు మించి రాణించారు' అని పేర్కొన్నారు. క్లిష్ట సమయాల్లోనూ సమతుల్యాన్ని పాటించిన జడ్జీగా జస్టిస్ ఎన్వీ రమణను కోర్టు ఎల్లప్పుడూ గుర్తుంచుకొంటుందని మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వ్యాఖ్యానించారు. 'ప్రస్తుతం మనం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఇలాంటి సమయాల్లోనూ జస్టిస్ రమణ సమతుల్యత పాటించారు. కోర్టు గౌరవాన్ని చిత్తశుద్ధితో కొనసాగించారు. అదే ప్రభుత్వంతో జవాబు చెప్పించేలా చేసింది' అని వివరించారు.

**పదవీకాలంలో చారిత్రాత్మక నిర్ణయాలు**

ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పొన్నవరానికి చెందిన జస్టిస్ ఎన్వీ రమణ.. తన జీవిత కాలంలో పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొన్నారు. 11 మంది సుప్రీంకోర్టు జడ్జీలు, 224 మంది హైకోర్టు జడ్జీలు, దేశవ్యాప్తంగా పలు ట్రిబ్యునళ్లలో దాదాపు 100 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, టెక్నికల్ అండ్ లీగల్ సభ్యులను నియమించారు. విచ్చలవిడిగా దేశ ద్రోహ చట్టాన్ని వినియోగించటానికి అడ్డుకట్ట వేశారు. తీర్పు ఇచ్చే నాటికి ఐపీసీ సెక్షన్ 124ఏ కింద నమోదైన అన్ని కేసులు, అప్పీళ్లు, ప్రొసీడింగ్స్‌ను నిలిపివేశారు. మనీలాండరింగ్ తీర్పును పునఃసమీక్షించారు. పెగాసస్ స్పైవేర్, లఖింపూర్ ఖీరి ఘటనలపై దర్యాప్తునకు ఆదేశించారు. బిల్కిస్ బానో గ్యాంగ్‌రేప్ దోషులను విడుదల చేయటంపైనా గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి ఈయన నేతృత్వంలోని ప్రత్యేక బెంచ్ నోటీసులు జారీ చేసింది. అంతేకాదు.. పదవీ విమరణ చేసే చివరి రోజున సుప్రీంకోర్టు వాదనలను లైవ్ స్ట్రీమింగ్ చేసేందుకు అనుమతి ఇచ్చి చరిత్ర సృష్టించారు.

**సుప్రీంకోర్టు చరిత్రలో తొలిసారి లైవ్ స్ట్రీమింగ్**

సుప్రీంకోర్టు చరిత్రలోనే తొలిసారిగా కోర్టు కార్యకలాపాలను లైవ్ స్ట్రీమింగ్ చేపట్టిన ఘనత జస్టిస్ ఎన్వీ రమణకే దక్కుతుంది. ఆయన తన పదవీకాలంలో చివరి రోజైన శుక్రవారం నాడు.. కోర్టు ప్రొసీడింగ్స్‌ను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాటు చేయించారు. 'ఆగస్టు 26 ఉదయం 10:30 గంటల నుంచి కోర్టు కార్యకలాపాలు ఎన్ఐసీ వెబ్ పోర్టల్‌లో లైవ్‌లో చూడొచ్చు' అని నోటీసు విడుదల చేశారు. ఈ సందర్భంగా అన్ని కోర్టులలో కూడా ప్రత్యక్ష ప్రసారాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యేల కొనుగోలుపై జీఎస్టీ వేయండి మేడం

హైదరాబాద్: 'ఎనిమిది రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాల కూల్చివేతకు అన్ని రకాల వ్యవస్థలను ఉపకరణాలుగా వాడుకోవడం సరిపోలేదనుకుంటా.. అదే తరహా తప్పును జార?ండ్, ఢిల్లీలోనూ పునరావృతం చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. నిర్మలా సీతారామన్ గారూ.. బీజేపీ చేస్తున్న బేరసారాలపై జీఎస్టీ విధించేందుకు ఇదే సరైన సమయం'అని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 'బీజేపీ ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల్లో 277 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసింది. అంటే ఎమ్మెల్యేల కొనుగోలుపై దాదాపు రూ.6,300 కోట్లు వెచ్చించింది. ఈ ధనమంతా ఎక్కడి నుంచి వస్తున్నట్లు'అని ఢిల్లీ అసెంబ్లీలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చేసిన ప్రసంగాన్ని కేటీఆర్ రీ ట్వీట్ చేశారు. కర్ణాటకలో అమర సైనికుల కుటుంబాలకు ఇచ్చే పరిహారంలో అక్కడి ప్రభుత్వం కోత విధించనుందంటూ వస్తున్న వార్తలపై కేటీఆర్ మరో ట్వీట్‌లో స్పందించారు. 'జాతీయత మీద పెద్దగా మాట్లాడే పార్టీ నుంచి ఈ తరహా నిర్ణయం రావడం బాధాకరం. దేశం కోసం ప్రాణాలు అర్పించే వీర సైనికుల త్యాగాలను ఆర్థిక భారంగా పరిగణించకూడదు. కర్ణాటక ప్రభుత్వం విచక్షణతో వ్యవహరించి ఈ నిర్ణయం వెనక్కి తీసుకుంటుందని అశిస్తున్నా'అని వ్యాఖ్యానించారు. అలాగే 'జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు ఎన్నో కోణాల్లో మెరుగ్గా పనిచేస్తున్నాయి. జనాభా సంఖ్య ఆధారంగా పార్లమెంటు స్థానాలను పునర్వ్యవస్థీకరిస్తే దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలుగుతుందనే వాదన వింటున్నా. అదే జరిగితే ఇంతకంటే అపహాస్యం మరొకటి ఉండదు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా యత్నాలు: తలసాని

హైదరాబాద్: శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా కొంతమంది కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. చిన్న వ్యాపారం చేసుకొని కుటుంబాన్ని పోషించే వారుంటారని, వారు ఇబ్బంది పడుతున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీఎం కేసీఆర్ పాలన అందించారని గుర్తు చేశారు. కావాలనే కొంతమంది కుట్రలకు దారితీశారనే విషయాన్ని మేధావులు గమనించాలని విన్నవించారు.

**పాఠశాల నుంచే దేశభక్తిని పెంపొందించాలి**

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందింపజేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు 15 రోజుల పాటు నిర్వహించిన స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించామన్నారు. గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించడానికి సహకరించిన తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, డిజిటల్ సర్వీస్ ప్రతినిధులను తలసాని సన్మానించారు.

# వరంగల్‌లో బీజేపీ సభకు హైకోర్టు అనుమతి

హైదరాబాద్: హనుమకొండలో బీజేపీ బహిరంగ సభకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇక్కడి సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో శనివారం బహిరంగ సభ నిర్వహించుకునేందుకు బీజేపీకి అనుమతి ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది. ఇటీవల రాష్ట్రంలో పలు బహిరంగ సభలకు అనుమతినిచ్చి, ఈ సభకు నిరాకరించడం సరికాదని పేర్కొంది. అయితే ఎలాంటి రెచ్చగొట్టే, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయవద్దని షరతు పెట్టింది. ప్రదర్శనలు, సభలు, ర్యాలీలను నిషేధిస్తూ పోలీసులు జారీ చేసిన నోటిఫికేషన్ చట్టవ్యతిరేకమని, దానిని సస్పెండ్ చేస్తున్నామని ప్రకటించింది. అయితే సభ ఎంతసేపు నిర్వహిస్తారు, ఎందరు జనం వస్తున్నారు, పార్కింగ్ ఏర్పా ట్లు తదితర వివరాలను వరంగల్ సీపీకి అందజేయాలని బీజేపీ నేతలకు సూచించింది. సభలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా అందుకు పిటిషనర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

**సభకు అనుమతి కోరుతూ కోర్టుకు..**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మూడో విడత ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా.. 27న హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో బహిరంగ సభ చేపట్టారు. కాలేజీ ప్రిన్సిపాల్ నుంచి సభ నిర్వహణ కోసం ఈ నెల 23న అనుమతి తీసుకున్నారు. కానీ తాము ఇచ్చిన అనుమతి రద్దు చేస్తున్నట్టు 25వ తేదీన ప్రిన్సిపాల్ ప్రకటించారు. శాంతిభద్రతల కారణాలతో సభకు అనుమతించబోమని పోలీసులు పేర్కొన్నారు. దీనిపై బీజేపీ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రిన్సిపాల్ సభకు అనుమతి ఇచ్చినా పోలీసుల ఒత్తిడి వల్ల రద్దు చేశారని.. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని విన్నవించారు. ఏదైనా పార్టీకిగానీ, సొసైటీకిగానీ సభలు, సమావేశాలు నిర్వహించుకునే ప్రాథమిక హక్కు ఉందంటూ.. గతంలో సుప్రీంకోర్టు, పలు హైకోర్టులు ఇచ్చిన తీర్పులను తమ పిటిషన్‌కు జత చేశారు.

**మధ్యాహ్నం కొనసాగిన వాదనలు..**

బీజేపీ నేతల పిటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.వినోద్‌కుమార్ శుక్రవారం మధ్యాహ్నం విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ వాదించారు. యూనివర్సిటీలు, కాలేజీలు రాజకీయ సభలు, సమావేశాలకు వేదిక కారాదని గతంలో ఇదే హైకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కళాశాలలో పరీక్షలు జరుగుతున్నాయని, సభ కారణంగా విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందనే ప్రిన్సిపాల్ సభకు అనుమతి రద్దు చేశారని కోర్టుకు వివరించారు. పిటిషనర్ల తరఫున అడ్వొకేట్ ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఇతర పాదయాత్రలు, సభలకు అనుమతిచ్చి.. ఈ సభకు ఇవ్వకపోవడం సరికాదని న్యాయమూర్తికి వివరించారు. ప్రత్యేక రాజకీయ ఎజెండాతోనే ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఇలా దాదాపు 2 గంటల పాటు వాదనలు కొనసాగాయి. అనంతరం న్యాయమూర్తి తన తీర్పు వెలువరించారు. రాష్ట్రంలో సభలు, సమావేశాల నిర్వహణకు ప్రత్యేక మార్గదర్శకాలేమీ లేవని గుర్తు చేశారు. గత వారం రోజుల్లో పలు సభలకు అనుమతి ఇచ్చి ఈ సభకు నిరాకరించడం సరికాదని పేర్కొన్నారు. గతంలో ఉస్మానియా యూనివర్సిటీలో రాహుల్ సభను నిరాకరించిన కారణాలు ఇక్కడ వర్తించవని చెప్పారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని కాలేజీలపైనే వీసీకి అధికారం ఉంటుందని.. మరో ప్రాంతంలోని కాలేజీలపై నిర్ణయాధికారం ఉండదని పేర్కొన్నారు. అయినా ఇక్కడ కాలేజీ, గ్రౌండ్ రెండూ కలిసి లేవని.. సభ కారణంగా విద్యార్థులకు ఇబ్బంది ఉండే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. సభ నిర్వహణ, శాంతిభద్రతలకు సంబంధించి నిర్ణయం తీసుకునే అధికారం వరంగల్ పోలీస్ కమిషనర్‌కు మాత్రమే ఉంటుందని.. కిందిస్థాయి అధికారులకు



## ఘనంగా బిజెపి ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ బీజేపీ ఉపాధ్యేక్షులు పాల .రవివర్మ జన్మదిన వేడుకలు జరిగాయి ఈ క్రమంలోఓ బీసీ యువమోర్ష పున్న ఈశ్వర్ ,చిట్యాలమండల కోశాధికారి బసొజ్ రమేష్ అలాగే రవివర్మ మిత్రులు వేణు,రమేష్,కిరణ్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు

# పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

కోరుట్ల ఆగస్ట్ 26 వార్త మిర్రర్: ఐలాపూర్ గ్రామానికి చెందిన కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి శాశిం ధర్ రెడ్డి వాళ్ళ నాన్న ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎం ఎల్ సి జీవన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారితో పాటుగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి పెరుమాండ్ల సత్యనారాయణ ఐలాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు నక్క సుధీర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు








# ఇంటింటా మొక్కలు నాటాలి...పర్యావరణాన్ని కాపాడాలి

జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అధ్యక్షతన జిల్లా లోని సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించబడినది. ఇట్టి సమీక్షా సమావేశం లో డి.ఆర్.డి.ఓ. శ్రీ ఎస్.వినోద్ మరియు ఇంచార్జ్ డి.పి.ఓ. పి.నరేష్ లు హాజరైనారు. తెలంగాణ రాష్ట్రము లో ప్రతిష్టాకరంగా చేపట్టిన తెలంగాణాకు హరితాహారం కార్యక్రమములో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో ఇంటిటా ప్లాంటేషన్, ఎవెన్యు ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ మరియు మల్టీ లేయర్ ప్లాంటేషన్ నందు ఎలాంటి గ్యాపులు లేకుండా రాగల 10,15 రోజులలో పూర్తి స్థాయిలో ప్లాంటేషన్ చేపట్టాలని ఆదేశించినారు. ఇట్టి విషయములో ప్రజాపతినిధులతో మరియు పంచాయతి కార్యదర్శులతో చర్చించి ఆయా గ్రామాలలో ఇంకను చనిపోయిన మొక్కల స్థానములో కొత్త మొక్కలను గుర్తించి రీప్లేస్ చేయుటకు, ట్రీగార్డ్ లు పాడై పోయినవాటిని గుర్తించి వాటి స్థానములో కొత్తవి ఏర్పాటు చేయుటకు చర్యలు గైకోనాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని గ్రామాలలో పారిశుధ్యం కార్యక్రమం సక్రమముగా అమలు జరిగే విధంగా ప్రత్యేక దృష్టి తీసుకొని ప్రజలకు విష జ్వరాలు,అంట వ్యాధులు ప్రభలకుండా తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతి అధికారి ని ఆదేశించారు.ప్రభుత్వం ద్వారా



మంజూరీ చేయ బడు చున్న అభివృద్ధి పనుల మరియు సంక్షేమ పథకము లను అర్హత గల వారికి అమలు చేయాలని సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు.ఇట్టి సమీక్షా సమావేశం లో చైర్ పర్సన్ మాట్లాడుచూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది పేదవారికి వివిధ కేటగిరిల క్రింద ఆసరా పింఛనులు ఆగస్టు,2022 మాసము నుండి నూతనముగా.మంజురిచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పేద ప్రజల పట్ల మాట్లాడుచూ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి గల దాతృత్వాన్ని జిల్లా ప్రజా పరిషత్ తరపున జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ధన్యవాదములు తెలియ జేసినారు.జగిత్యాల జిల్లాలో ప్రస్తుతం గల 2,02,000 (రెండు లక్షల రెండు వేలు) ఆసరా ఫింఛనుల తో పాటు కొత్తగా 31,000 మంది పేదవారికి వివిధ కేటగిరిల క్రింద ఆసరా ఫింఛనులు మంజూరి చేయడం వలన వారి జీవితాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆసరా కల్పించడం పట్ల జిల్లా ప్రజా పరిషత్ తరపున జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ కృతజ్ఞతలు తెలిపారు



## ముహమ్మద్ ప్రవక్తపై ఎమ్మెల్యే రాజా సింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్న వెంకటాపూర్ ముస్లింలు

కోరుట్ల ఆగస్ట్ 26 వార్త మిర్రర్: ముహమ్మద్ ప్రవక్త మీద మరియు ముస్లిం సమాజం మీద అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ పై కటిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముస్లింలు వరంగల్ నిజామాబాద్ జాతీయ రహదారిపై శాంతియుతంగా నిరసన ధర్నా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించి రాజా సింగ్ ను కటినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది.రాజా సింగ్ ను ఎమ్మెల్యే పదవి నుంచి తక్షణమే తొలగించాలని,చట్ట సభలకు పోటీ చేయకుండా రాజా సింగ్ నూ నిషే దించాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమాజంలో మతపరమైన ఘర్షణలు,అల్లర్లు చెలరేగే విధంగా కొందరు కావాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు అనేది జగం ఎరిగిన సత్యం అని, మత కల్లోలాలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్న వారిని బహిరంగంగా ఉరి తీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు అందరూ చైతన్యవంతులుగా అయి మతోన్మాధుల ఉచ్చులో పడకుండా జాగ్రత్త పడవలసిన అవసరం చాలా ఉన్నదని,భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ఔన్నత్యం అని, పరమత సహనం అనేది మన భారతీయత అనీ వారు హితవు పలికారు.ఈ నిరసన కార్యక్రమంలో ముహమ్మద్ యాకూబ్, రయీస్,ఇబ్రహీం, ముహమ్మద్ నబీ,హుస్సేన్,ముహమ్మద్ రఫీ, అస్లాం, ముహమ్మద్ నసీర్, హమీద్, షారుక్,సాజొద్దిన్,ఫరూక్,సమీర్ ,ముహమ్మద్ షారుక్, అబ్దుల్ ఆరిఫ్,హనీఫ్.అక్రం,ముహమ్మద్ సైఫ్, నవాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు






## ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ , కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి.

**ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివ శంకర్**

చండూర్, వార్త మిర్రర్ : ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28 న జరిగే ఉచిత హెల్త్ క్యాంప్ మరియు కంటి పరీక్షలు మెగా క్యాంప్ ను వినియోగించుకోవాలని ఆ ఫౌండేషన్ నిర్వాహకులు ఖమ్మం రాజశేఖర్ అన్నారు.జాతీయ చేనేత దినోత్సవం ని పురస్కరించుకుని బొల్లా సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్ గారు నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ. హెల్త్ క్యాంప్ ను హైదరాబాద్ సాయి సంజీవని హాస్పిటల్ వారి సౌజన్యంతో అనుభవజ్ఞులైన వైద్యులచే నిర్వహించనున్నటు తెలిపారు. ఆదివారం రోజు స్థానిక గట్టుప్పల్ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఈ ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఉచితంగా మందులు కూడా హెల్త్ క్యాంప్ నందు ఇస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమం కి కృషి చేస్తున్న ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ , నిరుపేదల కోసం జరిపిస్తున్న ఆరోగ్య కరమైన కార్యక్రమంని అందరు వినియోగించుకోవాలని కోరారు.



## జగిత్యాల బీసీ స్టడీ సర్కిల్ను సందర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 26 వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సందర్శించారు.స్టడీ సర్కిల్ లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఎమ్మెల్యే ఉచిత స్టడీ మెటీరియల్స్ , రైటింగ్ ప్యాడ్స్ ను పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకుని విద్యార్థులతో భోజనం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ,జిల్లా బీసీ సంక్షేమ అధికారి సాయి బాబా తదితరులు ఉన్నారు



## సబ్సిడీ కింద వడ్డెర్లకు వాహనాలు ఇప్పించాలి

**మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు బొంత రాజు**

వార్త మిర్రర్ నాంపల్లి: తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు అండ్ చైర్మన్ శివరాత్రి ఆయిల మల్లు ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు ఎన్నిక నాంపల్లి మండలం లో నంపల్లి గ్రామం తుమ్మలపల్లి గ్రామంలో నూతన గ్రామ కమిటీ నాంపల్లి మండల అధ్యక్షుడు పసుపుల శ్రీను ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది ఈ యొక్క కమిటీ కి మునుగోడు నియోజకవర్గం. అధ్యక్షులు బొంత రాజుగారు రావడం జరిగింది రాజుగారు ప్రసంగిస్తూ సబ్సిడీ కింద మాకు జెసిబి లు హిటాచీలు టిప్పర్లు ఎటువంటి షరతులు లేకుండా అర్హులైన వారికి ఇప్పించాలని ఇప్పటికి పూరి గుడిసెలలో చాలామంది వడ్డారు బ్రతుకుతున్నారు వారికి పక్కా ఇల్లు కట్టించాలని ఉన్న చోట ఉపాధి లేక ఇప్పటికి వలస వెళ్లే వడ్డెర్లు ఉన్నారని ప్రతి ఒక్కరికి ఉన్నచోట ఉపాధి కల్పించాలని మాట్లాడుతూ సభ ముగించడం జరిగింది ఈ సభ కు హాజరైన వారు మండల సహాయ కార్యదర్శి ఇరుగదిండ్ల ఇద్దయ మండల సీనియర్ నాయకుడు పసిపుల్ల దుర్గయ్య మేల్వాయి గ్రామ అధ్యక్షుడు నాగరాజు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు రావడం జరిగింది



## మహబూబ్ నగర్ జిల్లా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు టిఆర్ఎస్ కెవి అనుబంధంతో నూతన కమిటీ ఎన్నిక

వార్త మిర్రర్ జడ్చర్ల: శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో జిల్లాలోని అన్ని మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు సమక్షంలో టిఆర్ఎస్ కెవి అనుబంధ సంఘంగా నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కమిటీ అధ్యక్షులుగా రాజాపూర్ మండలానికి చెందిన ఐ.శేఖరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పటేల్ శ్రీనివాసులు. ప్రధాన కార్యదర్శిగా ఎం నర్సింలు. కోశాధికారిగా బి లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా కె యాదయ్య, వడ్ల ప్రకాష్, కే శ్రీనివాసులు, ఉషనప్ప. సహాయ కార్యదర్శులుగా కోల ప్రకాష్, గుంజ శంకర్, మంజుల సంయుక్త కార్యదర్శులుగా సాయిలు, నరసింహ, టీ ఇందిరా కార్యవర్గ సభ్యులుగా ఎస్ కుమార్, పి.దీప్లా నాయక్, జె. మంజా నాయక్, సి రమేష్, ఏ బాలయ్య, పి. ఖాజా మైనుద్దీన్, కే చెన్నయ్య, నీల్యా నాయకులను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ముఖ్య సలహాధారైన గోపె కేశవులు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



## సీఎంఆర్ఎఫ్ నిరుపేద రోగులకు వరం

**ఎమ్మెల్యే జి. జైపాల్ యాదవ్**

ఎంతోమంది నిరుపేద రోగులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్ ఒక వరంగా మారిందని కల్వకుర్తి ఎమ్మెల్యే జి. జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ గ్రీన్ పార్క్ కాలనీ ఆయన నివాసంలో లబ్ధిదారుడు ముత్యాల రమేష్ కు 32 000వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే జి జైపాల్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఎంతోమంది నింపేద రోగులకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందనీ అన్నారు. అరులైన వారు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ఎముక జంగయ్య, జిల్లెల్ల ఎంపిటిసి శోభశేకర్ రెడ్డి , మాడుగుల మండలం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి వెల్దండ అధ్యక్షుడు భాస్కరరావు, మాజీ ఉపసర్పంచ్ ఉపసర్పంచ్ పి. పాం డుగౌడ్, న్యాయవాది తిరుపతయ్య గౌడ్,జర్నలిస్ట్ నరేష్ ఉన్నారు.



## కనకదుర్గ అమ్మవారి కి వైభవంగా పాలభిషేకం, పుష్పాలంకరణ

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణమాసం ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం అమ్మవారికి పాలభిషేకం, పుష్పాలంకరణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి పుష్పాలంకరణ దాత, మండలంలోని పెద్దకాపర్తి గ్రామ మాజీ సర్పంచ్ కందిమల్ల రేణుక శిశుపాల్ రెడ్డి కి దేవస్థానం పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది. ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు శీల సత్యనారాయణ, గంజి వెంకటేశం, బుద్ధ విమల, పోకల అచ్చాలు, ప్రతాపరెడ్డి, జిట్ట శేఖర్, కౌన్సిలర్ పందిరి గీత రమేష్, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, తెరాస పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హనుమంతు, ఇమ్మడి వేంకటేశ్వర్లు, దేవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శేఖర్ నేత ఆధ్వర్యంలో చిమర్ల అర్జున్ రెడ్డి నీ కలవడం జరిగింది

కడ్తాల్ (వార్త మిర్రర్ ) శేఖర్ నేత ఆధ్వర్యంలో వైస్సార్ సి పీ పార్టీ కల్వకుర్తి ఇంచార్జి చిమర్ల అర్జున్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది మీ పూర్తి సహకారం మీ ఆశీర్వాదం నాకు కావాలి అని అర్జున్ రెడ్డి గారు కోరారు ఈ కార్యక్రమం లో శేఖర్ నేత గుదే రాములు యాదవ్ శంకర్ నాయక్ సిద్ధి గారి సురేష్ మూడు రవి బీమ్లా నాయక్ వరికుప్పల రాజు నేతి మల్లేష్ కంది కంటి రాజేందర్ గౌడ్ పవన్ కుమార్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల మాజీ ఎమ్మెల్యేలకు పెద్దమ్మ తల్లి బోనాల ఆహ్వానం




కోరుట్ల ఆగస్ట్ 26 వార్త మిర్రర్: మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో తేదీ :28.8.2022. ఆదివారం రోజున చెరుకు ఉత్పత్తిదారుల సంఘం మరియు నిజం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి రావలసిందిగా కోరుతూ కోరుట్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యేలు కొమ్మిరెడ్డి రాములు, కొమిరెడ్డి జ్యోతక్క కు మెట్పల్లి లోని ఆయన నివాసము పార్టీ కార్యాలయంలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, నిజం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ అధ్యక్షుడు గురజాల రాజిరెడ్డి, రైతు సంఘం నాయకుడు కట్కం గంగారెడ్డి, గొల్లపల్లి రమాగౌడ్లు ఈ మేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఆహ్వాన పత్రికను అందుకున్న పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్ యమ రాజయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ. జగిత్యాల జిల్లా రైతులకు గుండెకాయ లాంటి నిజం షుగర్ ఫ్యాక్టరీ మూతపడడం ప్రభుత్వ అసమర్థత వల్లేనని విమర్శించారు. 100 రోజులలో నిజం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇచ్చిన కవిత. ఫ్యాక్టరీని సాకుగా చూపి ఇక్కడి రైతుల బలహీనతలను ఓట్ల రూపంలో సొమ్ము చేసుకుందని ఆగ్రహించారు. చక్కెర ఫ్యాక్టరీ తెరిపించుట కొరకు కోరుట్ల మాజీ ఎమ్మెల్యేలు కొమ్మిరెడ్డి రాములు జ్యోతక్క ఆధ్వర్యంలో పాదయాత్రలు నిరాహార దీక్షలతో సుదీర్ఘ పోరాటం చేశామని గుర్తు చేశారు. చెరుకు ఉత్పత్తిదారుల సంఘం తలపెట్టిన ఈ బోనాల పండుగ సమస్త రైతు బాంధవుల శ్రేయస్సు కోరి జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సహా అన్ని కుల సంఘాల సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, ఎండి రైసోద్దిన్, మహమ్మద్ కుతుబుద్దిన్, పెంట ప్రణయ్ ,న్యాయవాది బత్తుల దీక్షిత్ ,కంటి హరికుమార్ నాగరాజు, ప్రసాద్, రఘు ,తదితరులు పాల్గొన్నారు.



## మెట్ పల్లి మండల బీజేపీ సమావేశం

మెట్ పల్లి ఆగస్ట్ 26 వార్త మిర్రర్: మెట్ పల్లి బీజేపీ మండల అధ్యక్షులు,ప్రధానకార్యదర్శి రాజ్ పాల్, శ్రీధర్ అధ్యక్షతన బండలింగాపూర్ లో జరిగిన మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు సాంబారి ప్రభాకర్,బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఇల్లె%శీ%దుల శ్రీనివాస్, నియోజకవర్గ యువ నాయకులు సురభి నవీన్ లు పాల్గొన్నారు. సురభి నవీన్ మాట్లాడుతూ బీజేపీ అధిష్ఠానం సూచన మేరకు అందరం కలిసి సమిష్టి గా ముందుకు వెళ్లాలని అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించుకొని నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని సూచించారు.రేపు వరంగల్ లో జరగబోయే ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభ కు మండలం నుండి పెద్ద ఎత్తున తరలి విజయవంతం చేయాలని నాయకులకు మండలం నుండి 4 బస్సులు బాధ్యతలు అప్పచెప్పి దిశానిర్దేశం చేశారు. పాల్గొన్న నాయకులు మంచాల శివకుమార్,కొండ్రికర్ల ఉప సర్పంచ్ రాజాం,మాజీ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్,బీజేపీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు జక్కని కుందన్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మారు జనార్దన్ రెడ్డి,ప్రధానకార్యదర్శి మారు రాజ్ కుమార్ రెడ్డి,బీజేపీ ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు బైరి అవినాష్,బీజేపీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయ ,బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపెల్లి కృష్ణమూర్తి, పెరుమాండ్ల కిషన్,గుండని భూమయ్య, రమేష్,నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## బస్సు కిందికిపోయిన బైక్ దానిపైన ఉన్న యువకుడు మృతి

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 26 వార్త మిర్రర్: జగిత్యాల-నిజామాబాద్ ప్రధాన రహదారిపై గల హస్నాబాద్ స్టేజి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామానికి చెందిన ఎల్లాల ఆకాష్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఆర్టీసీ బస్సును బైక్ ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## బిసి రాజ్యాధికార సాధన సమితి తోనే రాజకీయ చైతన్యం రాజ్యాధికారానికి సోపానం. గణేష్ సాగర్



బీసీ నాయకుల్లారా.. మునుగోడు నియోజక వర్గం లో బీసీ ల సత్తా చాటాలి మన ఐక్యత ను చాటాలి. ఉప ఎన్నికఐనా ఏ ఎన్నికైన సరే బిసి సంఘాల ఆధ్వర్యం లో మనం ఇక అభ్యర్థిని బరిలోకి దింపాలి. అంత వరకు మన బిసి ల కోసం చైతన్య కార్య క్రమాలు చేయాలి. ! బీసీలను ఏకమై ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలి ! మునుగోడులో 72% ఉన్న బీసీలము. బలమైన సంఖ్య మనది. మనకు భయమేల ! టికెట్లు అడుక్కోవడం ఎందుకు. మనమే పోటీ చేసి పోరాడితే పోయేదేముంది ! ఓడితే బీసీలము బలహీనులం అవుతాము ! గెలిస్తే బీసీల ఐక్యత చాకుతాం. ! మన ఐక్యత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించి బీసీ ఐక్యమత్యంతో రాష్ట్రాన్నే ఏలుతాం ! గణేష్ సాగర్. జిల్లా స్టాఫ్ రిపోర్టర్.



## స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా పది వెయ్యి ల కిలోమీటర్ల పాదయాత్ర డాక్టర్ విశారదన్ మహరాజ్

కోరుట్ల ఆగస్ట్ 26 వార్త మిర్రర్: కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ లోని బాబు జగజీవన్ విగ్రహం వద్ద డాక్టర్ విశారదన్ మహరాజ్ తలపెట్టిన పది వెయ్యిల కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా వచ్చేనెలలో కోరుట్ల కు విచేస్తున సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీ ఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో స్వరాజ్య స్థాపన అవగహన సదస్సు నిర్వహించారు. ఇట్టి సదస్సులో అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు చిట్యాల కరుణాకర్ మాట్లాడుతూ ఎస్.సి. ఎస్.టి బి.సి.మైనార్టీ వర్గాలు ఐక్యతగా వుండి ఏకతాటిపైకి వచ్చి స్వరాజ్య స్థాపణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గంగరాజం,జిల్లా కో కన్వీనర్ రమేష్,మెడిపెల్లి మండల కన్వీనర్ కోటేశ్ మహరాజ్,అంబేద్కర్ సంఘ జిల్లా నాయకులు చిట్యాల సాయి కృష్ణ,సంఘ నాయకులు చిట్యాల లచ్చయ్య,ఎడ్ల ప్రకాష్,బాపురపు సంజీవ్,బోలె శేఖర్,చిట్యాల కిరణ్,కనుక మనిదీప్, గంగరాజం దొనకొండ,రామిడ్ల అవినాష్,చిట్యాల మధు,సాయాన్న, తెడ్డు రాజాం,చిట్యాల సంజీవ్,చిట్యాల మహేష్, తాలపెల్లి మనోజ్,చిట్యాల భీమయ్యా తదితరులు పాల్గొన్నారు.



## విద్య అభివృద్ధి తోనే బీసీల అభ్యున్నతి సాధ్యం. సికీలా మెట్ల శ్రీహరి యాదాద్రి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు

యాదాద్రి వార్త మిర్రర్. : రాష్ట్రంలో కొత్తగా 33 బిసి గురుకుల పాఠశాలలు 15 బీసీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం అర్షనీయమని అన్నారు. సికిలమెట్ల శ్రీహరి. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో ప్రభుత్వ బిసి గురుకులాలను బీసీ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్య అభివృద్ధి తోనే బీసీల అభ్యున్నతి సాధ్యం గతంలో ఇంత గొప్పగా విద్యాలయాలను ఏర్పాటు చేసిన పాలకులు దేశంలోనే లేరు అని అన్నారు కెసిఆర్ గారు బిసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారు అన్నారు. సికిల మెట్ల శ్రీహరి. యాదాద్రి భువనగిరి జిల్లా. సర్పంచుల సంఘం అధ్యక్షులు.

## వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆలేరు వార్త మిర్రర్. : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ యాదగిరిగుట్ట నుంచి మొదలుపెట్టినటువంటి ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు వరంగల్ భద్రకాళి టెంపుల్ వద్ద జరుగుతుంది ఈ సందర్భంగా వరంగల్ లో భారీ బహిరంగ సభ ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో కీలకమైనటువంటి బహిరంగ సభ కు నాయకులు కార్యకర్తలు భారీగా తరలి మన సంఘటన శక్తిని చాటుదాం. కావున మన ఆలేరు నియోజకవర్గం పరిధిలోని నాయకులు కార్యకర్తలు వివిధ మోర్చాల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు తప్పనిసరిగా పాల్గొని బహిరంగ సభ విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే





## కీ"శే శ్రీమతి అనంత లక్ష్మమ్మ గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న. మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

సరూర్నగర్ వార్త మిర్రర్. :సరూర్నగర్ జ్యోతి క్లబ్ హాల్లో కీ"శే శ్రీమతి అనంత లక్ష్మమ్మ గారి దశదిన కర్మలో పాల్గొన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ యాదాద్రి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలామెట్ల శ్రీహరి గణేష్ సాగర్ యాదాద్రి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు కొండ గిరి గౌడ్ కర్నే భాస్కర్ పాశం కృష్ణ



## 1లక్ష ఎల్వోసి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల ఆగస్ట్ 26 వార్త మిర్రర్: జగిత్యాల పట్టణ 19వ వార్డ్ కి చెందిన గుండా రాజయ్య కు మెదడు లో రక్తం గడ్డకట్టడం తో శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ పట్టణ టీఆరెఎస్ యూత్ ఉపాధ్యక్షులు రామకృష్ణ తో కలిసి విషయాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా నిమ్స్ లో చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన ఒక లక్ష రూపాయల విలువగల ఎల్వోసి నీ రాజయ్య కు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ముస్కు నారాయణ రెడ్డి,తోటమల్లికార్జున్,ఏ ఎంసి వైస్ చైర్మన్ అసిఫ్,నాయకులు చదువుల కోటేష్, వొద్ధి రామ్మోహన్ రావు,కురుమ సంఘ నాయకులు గంగమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల నిర్బంధ విద్య వల్లే ఐశ్వర్య ఆత్మహత్య

**శాంతినికేతన్ పాఠశాల యాజమాన్యాన్ని ప్రిన్సిపల్ ని తక్షణమే అరెస్టు చేయాలి బంజారా నాయకుల డిమాండ్.**

హయత్ నగర్ వార్త మిర్రర్ : బంజారా కాలనీకి చెందిన లక్ పతి నాయక్. సరిత ల కూతురు ఐశ్వర్య హయత్ నగర్ లోని శాంతినికేతన్ పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది ఉపాధ్యాయుల నిర్బంధ విద్య వల్ల మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. బంజారా నాయకులు ఐశ్వర్య తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాల ముందు బైఠాయించారు ఐశ్వర్య చావుకు కారణమైన పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఐశ్వర్య కుటుంబానికి న్యాయం జరిగే వరకూ. ఆందోళన విరమించమని చెప్పారు న్యాయం కావాలి అని నినాదాలు చేశారు ఈ ఆందోళన కార్యక్రమంలో బంజారా కాలనీవాసులు. బంజారా నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు




## మైనార్టీ కౌన్సిలర్ బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వినతి పత్రం

కోరుట్ల ఆగస్ట్ 26 వార్త మిర్రర్: కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రికి వినతి పత్రం అందజేసిన బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మరియు మైనార్టీ కౌన్సిలర్ బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాల గురించి వివరించిన మజర్ మౌలానా వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తక్షణమే బైతుల్ మాల్ భవంతి కోసం 20 లక్షలు మంజూరు చేస్తూ అమానత్ సొసైటీ కోసం పది గుంటల భూమి త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మజర్ మౌలానా ని శాలువాతో సన్మానం చేసిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో కోరుట్ల మైనార్టీ టౌన్ సయ్యద్ ఫహీమ్, ఎండి.ముజఫర్ (సజ్జు) , ఎండి.రహీం,ఎండి.రఫీ, ఎండి.బాబా,సయ్యద్ అన్వర్, ఎండి.నజీబ్,ముల్లా మసూద్, మరియు బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలందరికీ పెన్షన్ లను మంజూరు చేయాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్: అర్హులైన పేదలందరికీ ఆసరా పెన్షన్ లను అందిచాలని సిపియం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో ని స్థానిక %=ఋా% కార్యాలయం లో రాధా కు వినతిపత్రాన్ని సిపియం పార్టీ పట్టణ కార్యదర్శి లు మల్లు గౌతమ్ రెడ్డి, బావండ్ల పాండు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఆసరా పెన్షన్ లో చాలా మంది అర్హులు ఉన్నపటికీ పెన్షన్లు కార్డులు రాలేదని అన్నారు.ఈ నెల31 వరకు కొత్త పెన్షన్ ల కోసం ధదరకాస్తు చేసుకోవాలని ప్రకటించి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటే తీసుకోలేదని అన్నారు.గడువు ఇంకా 4 రోజులే ఉనందున గడువును పెంచాలని డిమాండ్ చేశారు.వెంటనే ఆన్లైన్ లాగిన్ ఓపెన్ చేయాలనీ , అర్హులైన వారందరికీ అవకాసం కలిపెంచాలని లేని పక్షంలో పెద్దలను మీకరించి ఉద్యమం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా నాయకులలు రెమిడల్లా పరమేష్, మల్లయ్య ,యేసు, వెంకటయ్య వెంకటేశ్వర్లు పాపారావు తదితరులు పాలుగోనార్ .



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల: రాజాపూర్ మండలంలోని బీబీనగర్ గ్రామపంచాయతీలో పాత్లవత్ కేలి(85) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయన్ని TRS పార్టీ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి తెలియజేయగ ఆయన వెంటనే స్పందించి, సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా అంత్యక్రియల ఖర్చుల నిమ్మిత్తం 5000/– రూపాయల ఆర్థిక సాయన్ని అభిమన్యు యువసేన నాయకుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిబినగర్ TRS పార్టీ గ్రామ అధ్యక్షుడు బాబీ నాయక్, రవి నాయక్, బాలు నాయక్, లక్ష్మణ్ నాయక్, బాలునాయక్, శంకర్ నాయక్, హర్యానాయక్, తాండవాసులు, TRS నాయకులు, యువసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రిపోర్టర్ వెంకటేష్ ను పరామర్శించిన జడ్పీ చైర్మన్

మహేశ్వరం, వార్త మిర్రర్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హస్తినాపురం లోని నవీన హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహేశ్వరం మండల నమస్తే తెలంగాణ రిపోర్టర్ బంటు వెంకటేష్ ని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి తీగల అనిత హరినాథ్ రెడ్డి పరామర్శించారు... ఆపదలో ఉన్న జర్నలిస్టులను తప్పక ఆదుకుంటామని, జర్నలిస్టులు కూడా తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతి జర్నలిస్టు హెల్త్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, అలాగే జర్నలిస్టులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పేదరికంలో మగ్గుతున్న తెలంగాణ మహేశ్వరం మండల్ రిపోర్టర్ బంటు వెంకటేష్ కి ఈ సందర్భంగా తీగల అనిత హరినాథ్ రెడ్డి తనవంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఆస్పత్రిలో వెంకటేశ్ కు జరుగుతున్న వైద్యంపై డాక్టర్లను అడిగి తెలుసుకొని, తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.. జడ్పీ చైర్మన్ వెంట తెలంగాణ మాలల ఐక్య వేదిక అధ్యక్షుడు, మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్, దళిత జర్నలిస్టులు ఉన్నారు..



## పది పాసైన మైనార్టీ విద్యార్థులకు సన్మానం..

సంస్థాన్ నారాయణ పురం.వార్త మిర్రర్‌బీ: పది పాసైన ముస్లిం మైనారిటీ విద్యార్థులను మండలం కేంద్రంలోని మహబి మియా మజీద్ లో మాజీ అధ్యక్షులు ఫయాజ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎం.పీ టి.సి బచ్చనగౌని గాలయ్య యాదవ్ , నల్గొండ అగ్బర్ మౌలానా విచ్చేసి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులు ఇంకా అధిక మార్కులు తెచ్చుకొని నారాయణపురం గ్రామానికి విద్యార్థులుగా మంచి పేరు తేవాలి అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కో అప్షన్ సభ్యుడు గౌసోద్దీన్ ఖురుషి, సర్వేలు ప్రిన్స్ పాల్ యకుప్ అలీ,ఎం డి రహీం షరీఫ్,బడే సబ్, సోయల్,అమాన్,జానీ బాయి,ఇమ్రాన్,ముస్థాప ఖాన్, నజ్జు వాజిద్ తదితరులు పాల్గొన్నారు



## బోనాల వేడుకల్లో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి

సరూర్ నగర్, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిని ఆర్కే పురం డివిజన్ లోని కొత్త పేట రైతుబజార్ లోని శ్రీశ్రీశ్రీ మైసమ్మ అమ్మవార్ల బోనాల పండుగ ఉత్సవానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వెళ్లి అమ్మ వారినీ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దేప భాస్కర్ రెడ్డి, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ లో సమస్యలు తెలుసుకొని వాటిని అధికారుల దృష్టి కి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషిచేస్త అనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర %బాఎ% సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రెడ్డి , రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి , ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత వంశీ,ప్రవీణ్ కుమార్,శేశి,ప్రవీణ్ గలయ్య,పేదవురా సైదులు శ్రీకాంత్ రెడ్డి,విప్లవ్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు...

# ఘనంగా సేయింట్ మదర్ థెరీసా 112 వ జన్మదిన వేడుక విశ్వజనని సేవలు మరువలేనివి

**ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మదర్ థెరీసా సోషల్ ఆర్గనైజేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్**




స్థానిక సూర్యాపేట పట్టణ కేంద్రం, గోపాలపురం లోని డబ్ల్యూ. యమ్. ఈ. చర్చ్ ప్రాంగణంలో ఆల్ ఇండియా ఫెడరేషన్ అఫ్ మదర్ థెరీసా సోషల్ ఆర్గనైజేషన్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ వలపట్ల దయానంద్, ట్రెజరర్ జాటోత్ డేవిడ్ రాజు లి ఆధ్వర్యంలో 112 వ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు లి జిల్లా గౌరవ సలహా దారులు బిషప్ సాల్మాన్ రాజు ఆశీర్వాదం ఇవ్వగా, జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ చైర్మన్ డా శాంసన్ మామిడి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు రావు ప్రార్థన చేశారు. కన్వీనర్ వలపట్ల దయానంద్ కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టినారు అనంతరం లిజిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ విశ్వజననీ,పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యం గా, సమస్యలే స్ఫూర్తి.. సేవే లక్షం గా, మానవ సేవయే మాధవ సేవగా తన జీవితం ను త్యాగం చేసిన మాతృ మూర్తి సేయింట్ మదర్ థెరీసా సేవలు మరువలేనివని ఆమె యొక్క విగ్రహం త్వరలోనే సూర్యాపేట పట్టణం లో అన్నీ సామజిక వర్గాలను కలుపుకొని గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులనులికలిసి విగ్రహం ఏర్పాటు కు సహకారం కోరానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సేయింట్ మదర్ థెరీసా ఆగష్టు 26, 1910 ఆగ్నీస్ గోక్షా బొజాక్షు జన్మించిన అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్ సన్యాసిని. భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ ఆఫ్ఛా రిటీని భారతదేశంలోని కోల్కతా (కలకత్తా) లో 1950 లో స్థాపించింది. 1952 లో మదర్ థెరీసా కలకత్తా నగరంచే ఇవ్వబడిన స్థలంలో మొదటి హెూమ్ ఫర్ ది డయింగ్ (%ఎశీఎవ టశీ̄ ‾ష్ట్రవ ఎఎఱఅస్త్ర%) ను ప్రారంభించారు. భారతదేశ అధికారుల సహాయంతో ఆమె ఒక పాడుబడిన హిందూ దేవాలయాన్ని పేద ప్రజల ధర్మశాలగా మార్చారు. ఆమె దానికి కాళీఘాట్ పరిశుద్ధ హృదయ నిలయం ( కాళీఘాట్ హెూం ఫర్ ది డయింగ్) (నిర్మల్ హృదయ్) గా పేరు పెట్టారు. ఈ నిలయానికి తీసుకురాబడిన వారికి వైద్య సహాయాన్ని అందించి, వారి నమ్మకాల ప్రకారం ఆచార కర్మల ననుసరించి గౌరవంగా చనిపోయే అవకాశం కల్పించారు. ముస్లింలు ఖురాన్ చదివేవారు, హిందువులకు గంగా జలం అందించేవారు, కాథలిక్స్ కు వారి ఆచారం ప్రకారం అంత్యక్రియలు జరుపబడేవి. ఆమె మాటలలో అది “ఒక అందమైన చావు”, “జంతువులలా బ్రతికిన మనుష్యులకు దేవతల వంటి చావును కల్పించడం–ప్రేమతో , అక్కరతో.” ఆ వెంటనే మదర్ థెరీసా కుష్టు వ్యాధిగ్రస్తులకు శాంతి నగర్ అనే పేరుతో ధర్మశాలను ఏర్పాటు చేసారు. 1955 లో ఆమె అనాథలకూ, నిరాశ్రయులైన యువకుల కొరకు, పరిశుద్ధ హృదయ బాలల ఆశ్రయమైన నిర్మల శిశు భవన్ ను ప్రారంభించారు. ఈ సంస్థ త్వరలోనే అనేకమంది కొత్త వ్యక్తులను, విరాళాలను ఆకర్షించింది. 1960 నాటికి భారతదేశ వ్యాప్తంగా అనేక ధర్మశాలలను, అనాథ శరణాలయాలను, కుష్టు వ్యాధి గ్రస్తులకేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగింది. మదర్ థెరీసా తన సంస్థలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించారు. భారతదేశం వెలుపల వీరి మొదటి ఆశ్రయం వెనిజులాలో 1965 లో ఐదుగురు సిస్టర్స్ తో మొదలైంది. తరువాత 1968 లో రోమ్, టాంజానియా, ఆస్ట్రియాలలో బీ 1970 లలో ఆసియా, ఆఫ్రికా, యూరోప్లలో అనేక దేశాలలో మరియు యునైటెడ్ స్టేట్స్ లో అనేక ఆశ్రయాలను, ఫౌండేషన్లను స్థాపించింది. మిషనరీస్ అఫ్ ఛారిటీ కుష్టు వ్యాధిని అధిగమించుట కొరకు కలకత్తా నగరవ్యాప్తంగా వైద్యశాలలను ఏర్పాటు చేసి, వైద్యాన్ని, కట్టు కట్టడానికి అవసరమైన వస్త్రాలను, ఆహారాన్ని అందచేసింది. మిషనరీస్ అఫ్ ఛారిటీ అధిక సంఖ్యలో తప్పిపోయిన పిల్లలను చేరదీసింది. మదర్ థెరీసా వారికి ఆశ్రయాన్ని కల్పించాలని భావించారు. 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు, రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసింది. 1962 లో పద్మశ్రీ బహూకరించడం ద్వారా శతాబ్ద మూడో భాగంలో అందరికంటే ముందుగా భారత ప్రభుత్వం ఆమెను గుర్తించింది. తరువాతి దశాబ్దాలలో వరుసగా ఆమె అంతర్జాతీయ అవగాహనకు గాను జవహర్లాల్ నెహ్రూ పురస్కారాన్ని 1972 లోను,శాంతికి విఘాతం కలిగించే పేదరికాన్ని, దుఃఖాన్ని తొలగించేందుకు ఆమె చేసిన కృషికి గాను 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని, 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను పొందిందిమదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి, హెచ్ఐవి/ఎయిడ్స్ , కుష్టు, క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, గృహాలను, ఆహార కేంద్రాలను, బాలల, కుటుంబ సలహా కార్యక్రమాలను, అనాథ శరణాలయాలను, పాఠశాలలను స్థాపించి. 2007 నాటికి మిషనరీస్ అఫ్ ఛారిటీ ప్రపంచవ్యాప్తంగా 450 మంది సన్యాసులను, 5,000 మంది సన్యాసినులను కలిగి, 600 శాఖలను నిర్వహిస్తూ, 120 దేశాలలో పాఠశాలలను, ఆశ్రయాలను కలిగి ఉంది. ఆమె మరణానంతరం పోప్ జాన్ పాల్ %××% చే దైవ ఆశీర్వాదం (బీటిఫికేషన్), బ్లెస్డ్ థెరెసా ఆఫ్ కలకత్తా బిరుదు పొందింది. “ఉన్నత ఆశయాలకోసం చిరకాలం జీవించిన అరుదైన, ప్రత్యేక వ్యక్తి అని అమెరికాలో అత్యధికంగా అభిమానించబడిన ఏకైక వ్యక్తిగా గుర్తించబడి, 1999 లో యునైటెడ్ స్టేట్స్ లో జరిగిన ఒక సర్వేలో “20 శతాబ్దపు అత్యధిక అభిమానం పొందిన వ్యక్తి”గా ఎన్నికయ్యారు. మిగిలిన అందరు అభ్యర్థుల కంటే ఎక్కువ వ్యత్యాసంతో ఆధిక్యత పొందటమే గాక, అతి పిన్న వయస్కులు తప్ప అన్ని జనాభా వర్గాలనుండి ప్రథమ స్థానం పొందరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ల సువార్త చర్చ్ కో ఆర్డినేటర్ సి హెచ్ శ్యాం ప్రసాద్,హెూఫ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దైద వెంకన్న,ఉమ్మడి జిల్లా పాస్టర్స్ కన్వీనర్ చింత మనిషే పట్టణ అధ్యక్షులు మీసాల ప్రభు దాసు, మీసాల గోవర్ధన్,బొక్క ఏలీయా రాజు,గుగులోత్ బాలాజీ నాయక్, స్టిఫెన్, జాన్ ప్రకాష్, జె. డేవిడ్ రాజు, వై ప్రభాకర్,క్రిష్టఫర్కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రాజాసింగ్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**పట్టణముస్లింసోదరులురాష్ట్రపతికితెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కు తెలంగాణ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు**



హుజూర్ నగర్ ఆగస్టు 26 వార్త మిర్రర్ ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో శుక్రవారం రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మన్సూర్ అలీ ఉస్మానియా మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ బిక్కన్ సాబ్,షేక్ ఫరీద్ ,జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ మెంబర్ షేక్ సైదా,ఎండీ ముఖీత్ , ఎండిజాకీర్, షేక్ బాషా, షేక్ మంజూర్ అహ్మద్ ,ఎండి జాకీర్ ,షేక్ జానీ మియా, షేక్ నయీమ్, ఎండి జలీల్ లతో కలిసి భారత రాష్ట్రపతి కి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కి తెలంగాణా ఎలక్షన్ కమీషన్( సి ఈ ఓ)కి ఈమెయిల్ మరియు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశారు. అనంతరం మన్సూర్ అలీ మాట్లాడుతూ భారత లౌకిక అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఈ మధ్యకాలంలో కొంతమంది వ్యక్తులు కొన్ని పార్టీలు ఒక మతానికి ఒక వర్గానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ముస్లిం మైనార్టీల ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో దేశంలోని ముస్లిం మైనార్టీలు , ప్రజాస్వామ్య లౌకిక వాదులు మేధావుల మనోభావాలు దెబ్బతిన్నాయని భారతదేశంలోని తెలంగాణలో హిందూ ముస్లిం సిక్కు ఇతర వివిధ వర్గాలకు చెందిన మతస్తుల ప్రజలందరూ అన్నదమ్ములవలె సామరస్యపూర్వకంగా శాంతియుతంగా ఎవరి వృత్తి ధర్మాన్ని వారు పాటించు కుంటూ ఎవరికి నచ్చిన మతాన్ని వారు స్వీకరించి ప్రార్థనలు పూజలు దైవ కార్యక్రమాలు చేసుకుంటూ శాంతి సామరస్యాలతో భిన్నత్వం లో ఏకత్వంతో జీవిస్తున్నవారిని గోషామహల్ శాసనసభ్యులు రాజాసింగ్ ముస్లింలకు సమస్త మానవాళికు ఆదర్శప్రాయమైన గొప్ప ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ మెంబర్ షేక్ సైదా మాట్లాడుతూ ఒక ప్రజా ప్రతినిధి గా ఉండి ప్రజలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యక్తి ప్రజల మధ్య చిచ్చు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తన యొక్క శాసనసభ సభ్యత్వాన్ని తెలంగాణ రాష్ట్రంలో రద్దు చేసి ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకొని భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యన్ని దేశ గౌరవ ప్రతిష్టలు కాపాడాలని కోరుతున్నామని ప్రజాస్వామ్య వాదులు మేధావులు ఇలాంటి సంఘటనలను ఖండించాలని జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ మెంబర్ షేక్ సైదా తెలిపారు



## 28 న ఆసరా ఫౌండేషన్ హెల్త్ క్యాంప్

చండూర్, వార్త మిర్రర్: ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28 న జరిగే ఉచిత కంటి పరీక్షలు మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించనున్నట్లు, ప్రజలు ఇక ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఫౌండేషన్ నిర్వాహకులు ఖమ్మం రాజశేఖర్ కోరారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని న పురస్కరించుకుని బొల్లా సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్ నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ హెల్త్ క్యాంప్ ను హైదరాబాద్ సాయి సంజీవని హాస్పిటల్ వారి సౌజన్యంతో అనుభవజ్ఞులైన వైద్యులచే నిర్వహించనున్నటు తెలిపారు. ఆదివారం రోజు స్థానిక గట్టుప్పల్ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఈ ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉచితంగా మందులు కూడా హెల్త్ క్యాంప్ నందు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం కి కృషి చేస్తున్న ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ , నిరుపేదల కోసం జరిపిస్తున్న ఆరోగ్య కరమైన కార్యక్రమంని అందరు వినియోగించుకోవాలని కోరారు.

# ఇంటి ఇంటికి న్యూ ఇండియా పార్టీ ని తీసుకు వెళ్ళండి....

**తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి పిలుపు**



కరీంనగర్, వార్త మిర్రర్ : నవ యువతరానికి, భావితరాల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్రంలో, దేశం లో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ ఆవశ్యకత ఎంతైనా ఉంది అని న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి అన్నారు. ఈ మేరకు ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.. చీకటిలో ఉన్నా భారత ప్రజానికానికి రేపటి ఉదయించే సూర్యుడి లా న్యూ ఇండియా పార్టీ అవతరించింది అని ఆ ప్రకటన లో పేర్కొన్నారు. ప్రజల ముందుకు , బడుగు బలహీనవర్గాల కోసం, మీ ఇంటి ముందుకు వస్తున్నా న్యూ ఇండియా పార్టీ నీ ఆదరించి అక్కున చేర్చుకోవాలి అని ఆయన వేడుకున్నారు. సామాజికంగా, రాజకీయంగా ప్రజాసేవ చేయాలి అనుకునే ప్రతి ఒక్కరూ పార్టీలో చేరాలి అని మరియు చేర్పించాలి అని అలాగె యువత రాజకీయాల్లోకి రావాలి అని చట్ట సభల్లోకి యువతనె వెళ్ళాలి అని పిలుపునిచ్చారు ప్రజాసేవే పరమావధిగా, రాజ్యాధికారమే ధ్యేయంగా ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగ బద్ధంగా పార్టీ పటిష్టతకు రాజకీయ వ్యూహాలతో పార్టీనీ గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు నడుం బిగించాలి అని అన్నారు.. మేధావుల మౌనం రాష్ట్రానికి , ప్రజాస్వామ్యానికి ఎంతో నష్టం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల పార్టీగా, మన పార్టీగా , సగటు దిగువ తరగతిన ఉన్నా పేదల పక్షాన న్యూ ఇండియా పార్టీ పనిచేస్తుంది అని ఈ ప్రకటించారు. న్యూ ఇండియా పార్టీ నిర్మాణం గ్రామ స్థాయి నుండి చాలా బలంగా జరుగుతుంది అని అందరి పార్టీ గా ప్రతీ కార్యకర్తకు అండగా నిలిచి నాయకులుగా ఎదగడానికి ప్రోత్సహిస్తూ మరియ పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు కృషి చేసే ప్రతీ ఒక్కరికి గుర్తింపు వుంటుంది అని న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి పేర్కొన్నారు

## బహిరంగ సభ సక్సెస్ చేయాలి



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ తలపెట్టిన 3–విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా, తేదీ 27 వ తేదీన వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ హన్మకొండ లో జరగబోయే ముగింపు బహిరంగ సభకు, ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకేశ్ నడ్డా పాల్గొననున్నారని బిజెపి రాష్ట్ర నేత , సింగల్ విండో మాజీ చైర్మెన్, కొలన్ శంకర్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర జిల్లా,మండల నాయకులు ప్రజాప్రతినిదులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజాస్వామ్య యుతంగా కొనసాగుతున్న బండి సంజయ్ పాదయాత్రను అడ్డుకొని, రాష్ట్రములో అలజడలను సృష్టించాలని టిఆర్ఎస్ సర్కారు ప్రయత్నాలు చేస్తోందని కొలన్ శంకర్ రెడ్డి మండిపడ్డారు. టిఆర్ఎస్ పార్టీ నాయకత్వం కుట్రలను బిజెపి కార్యకర్తలు అడుగడుగునా ఛేదించి బండి సంజయ్ పాదయాత్రను విజయవంతం చేశారని, అలాగే ముగింపు సభను కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038